## వేద పాఠశాలకు రూ.1లక్ష 25 వేల భారీ విరాళం

**- అందజేసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**

**- వేద మంత్రోచ్ఛారణల ద్వార వీర్లపల్లిని ఆశీర్వదించిన అర్చకులు**

**షాద్‌నగర్, జూన్ 4, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామ సమీపంలోని శ్రీ కాశీ జగద్గురు వేదమ ఆగ పాఠశాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ.1లక్ష 25వేల భారీ విరాళం ఆశ్రమానికి అందజేశారు. అనంతరం వేద పాఠశాల అర్చకులు వీర్లపల్లి శంకర్ వేదమంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగనూరి బస్సు మప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాల్‌రాజ్‌గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం,నాగుల పల్లి సర్పంచి నర్సింలు, తుపాకుల శేఖర్, శ్రీను, లింగారెడ్డిగూడ ఆశోక్, దేవగిరి నవీన్, గణేష్ రాథోడ్, యాదయ్య, మాణిక్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పోలీసు శాఖ పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎస్పీ

**వికారాబాద్,జూన్ 04, ప్రభాతవార్త:** పోలీసు శాఖ పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వారోత్సవాలలో భాగంగా సురక్షా దినం సంధార్భంగా ఆదివారం జిల్లా ఎస్పీ కార్యలయంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ల ు జిల్లా ఎస్పి ప్రారంభించారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల ు పురస్కరించుకుని జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్ పనితీరు వింగ్‌ల ు స్టాల్స్ రూపంలో పెట్టి జిల్లాలోని ప్రజలకు అవగా హన కొరకు చూపించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పోలీస్ డిపార్ట్మెంట్ లో జరిగిన మార్పులు, షీటీమ్, ఉమెన్ సేఫ్టీ వింగ్, కళాజాత బృందం, ఫ్రెండ్లీ పోలిసింగ్, సైబర్ నేరాలు మొదలగు విషయాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పి మురళీధర్, వికారాబాద్ డిఎస్‌పి సత్యనారాయణ, డిటిసి డిఎస్‌పి విజయ్‌కుమార్, డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ బల్వంతయ్య, ఐటిసిటి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌రావు, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ ప్రమీల, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ దాసు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు ప్రశంసనీయం

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

**దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా**

**పోలీసు సురక్షా దినోత్సవం**

**పోలీస్ వ్యవస్థ బలోపేతానికి**

**రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఎమ్మెల్యేలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ పోలీసుల సేవలు ప్రశంసనీయమని, మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగ షీ-టీమ్స్‌ను ఏర్పాటు అభినందనీయమని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట మండల పరిధిలో ఉన్న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగ పోలీసుల సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసుల బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో జిల్లా వ్యాప్తంగ పోలీసులు చేపడుతున్న శాంతి భద్రతల పరిరక్షణ, స్నేహపూరిత విధానం, సమర్ధవంతమైన సేవలతో ప్రజలకు మంచి ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. పోలీసుల కోసం అత్యాధునిక వాహనాలు, మౌళిక సదుపాయాలు, సాంకేతికతతో పోలీస్ వ్యవస్థ మరింత పటిష్టతతో ఉందన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఇరవై నాలుగు గంటల పాటు వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. పోలీసు ఉన్నతాధికారి నుంచి చిన్న స్థాయిలో ఉన్న పోలీసు సిబ్బంది వరకు విశేష కృషి చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. పోలీసులు తెలంగాణలో పటిష్టమైన పోలీసు వ్యవస్థతతో కూడిన కౌంటర్ ఇంటిలిజెన్స్ విభాగం యావత్ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పూర్తి స్థాయిలో భద్రతను కల్పిస్తూ శాంతి భద్రతలు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పోలీసు శాఖకు అధునాతన సదుపాయాలు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు సురక్షా దినోత్సవంతో పోలీసుల బైక్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు, డిసిపి, తదితరులు

భయం పోయి స్నేహభావం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఏసిపి భాస్కర్ గౌడ్, ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ ,శ్రీధర్ కుమార్,శంషాబాద్ మున్సి పల్ చైర్‌పర్సన్ కొల్లం సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్,సబ్ ఇన్స్‌పెక్టర్లు రాజ్ కుమార్,సరిత,దేవరాజ్,పలువురు పోలీస్ అధికారు లు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు,అధికారులు పాల్గొన్నారు.

### పోలీస్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

**కడ్తాల్,జూన్ 4, ప్రభాతవార్త :** పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం సందర్భంగా కడ్తాల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ నుండి ఎంబిఎ గార్డెన్ వరకు భారీ ర్యాలీలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత శాంతి భద్రతలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సుమారు 5 వేల కోట్ల బడ్జెట్‌తో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి నిఘా వ్యవస్థను పటిష్టం

మానికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. వాలిబాల్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ వారిని అభినందించారు. పోటీలలో గెలుపొందిన మంబాపూర్ జట్టుకు మొదటి బహుమతిగా రూ.5వేలు, సాయినగర్ జట్టుకు రెండో బహుమతిగా రూ. 3వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు సిఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఆకాంక్షలకు అనుగుణంగా పోలీసు శాఖలో ఘననీయమైన మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. మహిళల భద్రత విషయంలోను హోంశాఖ పటిష్ట కార్యచరణను అమలు చేస్తుందని అన్నారు. అంతకుముందు డిఎస్పీ శేఖర్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలను వివరించారు. డయల్ 100, పోలీసు పెట్రోలింగ్, బ్లూ కోర్స్, సీసీ కెమరాల ఏర్పాటు, సైబర్ నేరాల నియంత్రణపై వివరించారు. మరోవైపు ఎడిఎఫ్ఎస్ డాన్స్ ఇన్స్ట్యూట్, వీఎస్ డ్యాన్స్ ఇన్స్ట్యూట్ వెంకట్, శివ మాస్టర్ల ఆద్వర్యంలో చిన్నారులచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. డ్రంక్ ఆండ్ డ్రైవ్, ట్రాఫిక్ నిబంధనలపై చిన్నారులు ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, ముస్లిం వెల్ఫేర్ నాయకులు కమల్ అతర్, కౌన్సిలర్లు అస్లాం, సాజిద్‌అలీ, భీంసింగ్, ప్రభాకర్‌గౌడ్, మంకాల్ రాఘవేందర్, అంతారం సర్పంచ్ రాములు, నాయకులు సలీం, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రం శాంతిభద్రతలకు తలమానికం శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి

**షాద్‌నగర్, జూన్ 4, (ప్రభాతవార్త) :** గడిచిన 9 ఏళ్లలోనే తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలకు తలమానికంగా మారిందని, దేశంలోనే నెంబర్ వన్ స్థాయిలో ఉందని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో ఏసీపీ కుషాల్కర్, స్థానిక పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ డీసీపీ నారాయణ, శంషాబాద్ ఏసీపీ, తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రాజావరప్రసాద్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. అంతకుముందు శంషాబాద్ నుంచి షాద్‌నగరన వరకు పోలీస్ శాఖ వామన శ్రేణి ర్యాలీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా డీసీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... శాంతి భద్రతలు ఎక్కడ ఉంటే అక్కడే అభివృద్ధి వేగవంతంగా ఉంటుందని, శాంతి భద్రతల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. ఒక ప్రాంతంలో అభివృద్ధి జరగాలంటే శాంతిభద్రతలు ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలు నేడు అర్థరాత్రి పూట కూడా సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారంటే శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు అయ్యాకా సాంకేతిక పరంగా పోలీసు శాఖ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 66 శాతం సీసీ కెమెరాలు ఉన్నాయని ఇది గొప్ప పరిణామంగా ఆయన అభివర్ణించారు. 10 లక్షల సీసీ కెమెరాల లక్ష్యాన్ని చేదిస్తూ 11, 12 లక్షల వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో చలాన్ల సంస్కృతిని కొంత మంది విబేదించినప్పటికీ అది మన మంచి కోసమనే విషయాన్ని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు నవీన్‌కుమార్, బాలరాజు, సత్యనారాయణ, శంషాబాద్ రూరల్ సీఐ శ్రీధర్, ఎస్సైలు విజయ్, దేవిక, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు యుగంధర్, కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్, కౌన్సిలర్లు ప్రతాప్‌రెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్, కిశోర్, జూపల్లి శంకర్, బచ్చలి నర్సింహులు, సర్పంచి పల్లె శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి

## ఎల్‌బినగర్‌లో ఘనంగా సురక్ష దినోత్సవ వేడుకలు



కార్యక్రమానికి హాజరైన మంత్రి సబితాఇంద్రారెడ్డి



ర్యాలీలో పాల్గొన్న పోలీసులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4, (ప్రభాతవార్త) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎల్ బి నగర్‌లో జరిగిన సురక్ష దినోత్సవంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో భారీ ఎత్తున తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తునట్లు అందరూ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2014కు ముందు ఎట్లుండే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ఇప్పుడు ఎట్లా మారిందో ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. దేశం మొత్తంలో నెంబర్ వన్‌గా తెలంగాణ పోలీస్ నిలుస్తుందన్నారు. స్వరాష్ట్రంలో నూతనంగా పోలీస్ స్టేషన్లు, ఏసీపీ, డీసీపీ జోన్లు, కమీషనరేట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు. పై స్థాయిలో సీపీ నుంచి మొదలుకొని హోం గార్డు వరకు నేడు ర్యాలీలో పాల్గొని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు. తాళం వేయనిది ఒక పోలీస్‌స్టేషన్ మాత్రమేనని, రాత్రింబవళ్లు ప్రజల కోసం పనిచేస్తూ అందరూ ప్రశాంతంగా నిద్రపోయేలా పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. శాంతి భద్రతలు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం అని తద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడాపోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చారని, నూతన ఉద్యోగాలతో పాటు ఆధునాతన వాహనాలు సమకూర్చారన్నారు. అభివృద్ధికి అంకితం అవుదాం... తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగస్వాములు అవుదాం అని మంత్రి పిలుపునిచ్చారు.అంతకు ముందు త్రివర్ణ రంగుల బెలూన్లను గాలిలోకి ఎగరవేసి భారీ పోలీస్ ర్యాలీని మంత్రి ప్రారంభించారు. మీకోసం మేమున్నాం అంటూ సైరన్ల మోత మోగిస్తూ కథం తొక్కిన పోలీస్ దళాలు... యువత త్రివర్ణ పతకాలు చేత బట్టి పోలీసులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచ కొండ సీపీ చౌహన్, మూసి రివర్ బోర్డు చైర్మన్ సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయనంద్,, డీసీపీలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కల్పిస్తుందని ఆయన అన్నారు. దీంతో షీటీమ్‌తో పాటు ప్రతి చోటా పెట్రోలింగ్ కార్స్, బ్లూకోట్స్, ఫైర్ వెహికిల్స్ అందుబాటులో ఉండేలా అన్ని రకాల చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. పోలీసులు శాంతి భద్రతలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావటం జరుగుతుందని, హరితహారం వంటి వాటికి కూడ అమలు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, డిసిపి సందీప్, ఎసిపి రామలింగరాజు, శామీర్‌పేట సిఐ నిరంజన్‌రెడ్డి, పలువురు వివిధ పోలీస్‌స్టేషన్ల పోలీసు అధికారులు, సిబ్బంది.జిల్లా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్‌లో..

**శంషాబాద్ జూన్4,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శంషాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సురక్ష దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శంషాబాద్ ఇన్స్‌పెక్టర్ ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష దినోత్సవ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ జోన్ డిసిపి నారాయణ రెడ్డి ముఖ్యఅతిథు లుగా హాజరయ్యారు.ప్రజలకు చేరువయ్యేందుకు పార దర్శకంగా సేవలు అందించేందుకు పోలీస్ డిపార్ట్‌మెంట్లో తీసుకువచ్చిన మార్పులను వారు ప్రజలకు వివరించారు. ఫ్రెండ్లి పోలీసింగ్ ద్వారా సామాన్య ప్రజలకు కూడా ఎం తో మేలు జరుగుతున్నదని పోలీసులు అంటే

చేసిందని, ఇటీవల 500ల కోట్ల రూపాయలతో కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేసి తెలంగాణ మొత్తం నిఘానీడలో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులకు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కమ్లి మొత్యానాయక్, జడ్పీటిసి దశరథ నాయక్, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, చైర్మన్ గంప వెంకటేష్, రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య,వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్, ఎంపిటిసి సభ్యులు లచ్చిరాంనాయక్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఉపేందర్, సబ్ ఇన్స్‌పెక్టర్ హరిశంకర్‌గౌడ్, పోలీస్‌శాఖ సిబ్బంది, ఎంపిడిఓ రామకృష్ణ, ఉపసర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు ఎర్రోళ్ల రాఘవేందర్, చందోజీ, బిక్య, గోపాల్, వినోద్, గణేష్, అంజి, జగన్, ఇర్షద్ పాల్గొన్నారు.

### పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సురక్ష దినోత్సవం

**తాండూరు, జూన్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మూడో రోజు పోలీసుశాఖ ఆద్వర్యంలో సురక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం తాండూరు పట్టణంలో డిఎస్పీ శేఖర్‌గౌడ్, పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి నేతృత్వంలో పట్టణంలోని ఇదిరానగర్ గుండుపీర్ల వద్ద యువతకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 6టీమ్‌లు పాల్గొనగా ఫైనల్ పోటీలకు మంబపూర్, సాయినగర్ టీమ్ చేరుకొని మంబాపూర్ జట్టు విన్నర్‌గా నిలిచింది. ఈ కార్యక్ర



సురక్ష దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే



పోలీస్ అధికారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, తదితరులు

## మీర్పేట్ కార్పోరేషన్ సమగ్రాభివృద్ధికి కృషి

**- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4, (ప్రభాతవార్త) :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పోరేషన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఆర్సీఐ రోడ్డు నుంచి డీఎస్ఆర్ కాలనీ, లలితనగర్ మీదుగా నందనవనం వరకు రూ.1 కోటి 20 లక్షలతో రోడ్డు వెడల్పు పనులకు, రాఘవేంద్ర నగర్ నుంచి న్యూ గాయత్రి నగర్ వరకు 65లక్షలతో చేపట్టే రోడ్డు విస్తరణ పనులకు, అంబేద్కర్ విగ్రహం నుంచి న్యూ గాయత్రినగర్ వరకు 60 లక్షలతో చేపట్టే రోడ్డు వెడల్పు పనులకు ఆటో స్టాండన నుంచి క్రికెట్ గ్రౌండ్ లైబ్రరీ వద్ద పోస్ట్ బాక్స్ వరకు 85 లక్షలతో చేపట్టే రోడ్డు పనులకు ఆదివారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్‌ల సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో మీర్పేట్ కార్పోరేషన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. తాగునీరు, రోడ్డు, డ్రైనేజీ లాంటి కనీస సౌకర్యాలతో పాటు పట్టణ ప్రగతిలో భాగంగా సమీకృతా మార్కెట్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని గొలుసుకట్టు చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఇప్పటికే చందనం చెరువు అభివృద్ధి చేశామని, మిగతావి కూడా అదేవిధంగా సుందరీకరణ చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించి 9 ఏళ్లు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్, డీప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, పార్టీ ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, కార్పోరేటర్ లావణ్య, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి టెన్ని కాయిట్ క్రీడా పోటీలు




క్రీడాకారులకు మెమోంట్‌లు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి జూన్4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో 2023-2024 సంవత్సరానికి బాయ్స్,గర్ల్స రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ వారి సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర 22 జిల్లాల నుండి క్రీడాకారులతో వెల్జాల్ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పిఈటి పరమేష్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా క్రీడా పోటీలు జరిగాయి .ఆదివారం ముఖ్యఅతిథి సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ హాజరై టెన్నికాయిన్ క్రీడల్లో గెలిచిన నిజాబాద్,రంగారెడ్డి క్రీడాకారులను సన్మానించి మెమోంట్‌లు అందజేశారు.ఈ సందర్భంగా సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని గెలుపొటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ టెన్నికాయిట్ ప్రధాన కార్యదర్శి యాదయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి శ్యామ్ సుధర్,జిల్లా చైర్మన్ చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ,ప్రభాకర్,రంగారెడ్డి జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,మాజీ ఎంపిటిసి శ్రీనివాస మూర్తి,ఉప సర్పంచ్ అజీజ్,ఎంపిటిసి అంబాజీ, వార్డు సభ్యులు విజయ్, శ్రీరామ్, అసోసియేషన్ సభ్యులు మహేందర్,చైతన్య రవీందర్, నాయకులు ముకుందరావ్,ప్రకాష్ గౌడ్,వానరసి వెంకటేష్, శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యం గౌడ్, విజయ్‌యాదవ్, సుధాకర్, సుల్తాన్, శ్రీశైలం, విష్ణు సాయి, కిరణ్,వివిధ జిల్లాల పిఈటిలు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది : చల్లా నర్సింహ్మారెడ్డి




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి చల్లా నర్సింహ్మారెడ్డి

**కందుకూరు, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ఆశయాలను వమ్ముచేసిన రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలకు రాబోయే రోజులలో తెలంగాణ ప్రజలు తగిన రీతిలో బుద్దిచెపుతారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. అధివారం కందుకూరు మంలంలో మండల పార్టీ అధ్యక్షులు సబావట్ క్రిష్ణానాయక్ జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి తో కలిసి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్టం ఏర్పడితే ఈ ప్రాంత ప్రజలకు ఉపాది అవకావాలు పెరుగుతాయని అభివృద్ధి జరుగుతుందని నిదులు, నీల్లు, నియామకాలు, నినాదంతో ప్రజలు ఉద్యమం చేశారన్నారు. వారి అకాంక్షలను గుర్తించిన కాంగ్రేస్ పార్టీ అధినేత్రి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తే పాలనా పగ్గాలు చేపట్టిన బిఅర్ఎస్ పార్టీ ప్రజల అకాంక్షలను పక్కన పెట్టి స్వంత ప్రయోజనాలతో గత తోమ్మిది సంవత్సరాల కాలంగా ప్రజలను మోసంచేస్తు పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఇక బిజెపి రాజకీయ లబ్దికోసంన పాకులాడుతు ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. రాడోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మల్లి ప్రజలను మోసం చేయడానికి దశాబ్ది ఉత్సవాల పేరుతో డ్రామాలు అడుతున్నాయని వీరి అగడాలను గుర్తించిన తెలంగాణ ప్రజలు వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాబోయే కాలంలో కాంగ్రేస్ అధికారంలోకి వస్తుందని తెలంగాణ ప్రజల అకాంక్షల ను నెరవేరుస్తుందని వారు తెలిపారు. నాయకులు రానాప్రతాప్‌రెడ్డి, జగన్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్ సుష్మితకు ఘన సన్మానం

**షాద్‌నగర్, జూన్ 4, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఇప్పలపల్లి శ్రీశైలం కూతురు సుష్మిత యూపీఎస్సీ సీవిల్స్‌లో ఆల్ ఇండియా 384 ఉత్తమ ర్యాంక్ సాధించడంతో ఆదివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ర్యాంకర్ సుష్మితకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీవిల్ ర్యాంకర్ సుష్మిత ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉందని, తన స్ఫూర్తితో మరెంతో మంది అమ్మాయిలు ఉన్నత చదువులు చదవడానికి ముందుకు వస్తారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి షాద్‌నగర్‌కు మంచి పేరును తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, నాగరాజు తదితరులు ఉన్నారు.



సుష్మితను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

## అంబేద్కర్ లోహియా కమ్యూనిటిహాల్ భవనాన్ని మాదిగ బంధు మిత్ర సంఘానికి అప్పగించాలి


నూతన అంబేద్కర్ కమ్యూనిటిహాల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు సుమాన్ కుమార్

అఫ్జల్‌గంజ్, జూన్ 4 ప్రభాతవార్త: చుడీ బజార్‌లో నూతనంగా నిర్మాణం చేపట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లోహియా కమ్యూనిటిహాల్ భవనాన్ని మాదిగ బంధు మిత్ర సంఘానికి అప్పగించాలని మాదిగ బంధు మిత్ర సంఘం మహా నగర పాలక సంస్థను కోరారు. ఈమేరకు ఆదివారం చుడీ బజార్ అంబేద్కర్ లోహియా కమ్యూనిటిహాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి పి.సు మన్‌కుమార్ మాట్లాడుతూ చుడీబజార్, జుమ్మెరాత్ బజార్ పరిసరా ప్రాంతాలల్లో అధికంగా దళితులు ఉన్నట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల వారి పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పంక్షన్‌హాల్ తీసుకునే శక్తి లేదన్నారు. ఈ విషయమై తెలంగాణ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, సాంఘీక సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్, మహా నగర పాలక సంస్థ కమిషనర్ లోకేష్‌కుమార్‌ను కలిసి విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో పి.వెంకటేష్, జి.రాజేష్, జె.నరహరి, పి.క్రాంతికుమార్, ఎం.బి.అనిల్‌కుమార్, బి.శ్రీనివాస్, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమ్మెకు సంపూర్ణంగా మద్దతు : ఎఐటియుసి

సైఫాబాద్, జూన్ 4 ప్రభాతవార్త: తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్ల చేపట్టిన సమ్మెకు ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణంగా మద్దతు ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 97 లక్షల మంది వినియోగదారులకు 17,200 మంది రేషన్ డీలర్లు ప్రజా పంపిణి పథకం కింద బియ్యం, గోదుమలు, చెక్కర, తదితర వస్తువులను ప్రజలకు అందించడంలో చురుకైన పాత్రను పోషిస్తున్నారని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ తెలిపారు. రేషన్ డీలర్ల ఆదాయం నానాటికి దిగజారిపోయిందని, అప్పుల పాలైనామని, కెరళ రాష్ట్రంలో మాదిరిగా నెలకు 30 వేల రూపాయలు చెల్లించాలని, కెరలలో మాదిరిగా 21 రకాల వస్తువులను రేషన్ డీలర్లు పంపిణికి అవకాశం కల్పించాలని, 1 శాతం తరుగును అమోదించాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో రేషన్ డీలర్లు సమ్మెకు దిగవలసి వచ్చిందన్నారు. తక్షణమే రేషన్ డీలర్ల డిమాండ్‌లను ప్రభుత్వం అమోదించి సమ్మెను విరమింపజేయాలని బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీలర్ల సమ్మెకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎఐటియుసి, సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ పోరాటాలు, ఉద్యమాల్లో పాల్గొంటారని ఆయన హెచ్చరించారు.

## వృద్ధుల జీవితాల్లో బ్రతుకు భరోసా కల్పించాలి

**బుల్లితెర సీరియల్ నటుడు ద్వారాకేష్**


వృద్ధ మహిళలకు ఉచితంగా నిత్యాసర వస్తువులు పంపిణి చేస్తున్న ద్వారాకేష్

సైఫాబాద్, జూన్4 ప్రభాతవార్త: పేదరికంలో మగ్గిపోతున్న వృద్ధుల జీవితాల్లో బ్రతుకు భరోసా కల్పించడం మన అందరి బాధ్యతని బుల్లితెర సీరియల్ నటుడు ద్వారాకేష్ చెప్పారు. యువకుల్లో సామాజిక సేవా, దేశభక్తి, పెద్దల పట్ల గౌరవం, ప్రేమానురాగాలు ఉండాలని ఆయన సూచించారు. శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ వృద్ధ మహిళలకు నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సినిమాలు, సిరియల్స్ సందేశాత్మకంగా ఉండాలని, దేశభక్తి, ప్రమానురాగాల కలయక కలిగి సమాజాన్ని మేల్కోలిపే విధంగా ఉండాలని చెప్పారు. దేశంలో ఎక్కువగా యువత ఉండటం మన అదృష్టంగా భావించాలని, వారి ద్వారానే దేశం పురోభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. మన యువత, మన దేశం ప్రపంచానికి మార్గదర్శకం కావాలని అయన ఆకాంక్షించారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న జి-20 సమావేశాలకు ప్రపంచ వ్యాప్తంగా అధిక దేశాలు పాల్గొంటున్న నేపథ్యంలో వారికి మన దేశంలో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు వృద్ధుల సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలను తెలియపర్చి ప్రపంచ వృద్ధుల శాంతిని కోరుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా, దుర్గారామ్ పాల్గోన్నారు.

## సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలు చేస్తున్న సేవలను వినియోగించుకోవాలి

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి**


ప్రారంభిస్తున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

చిక్కడపల్లి, జూన్ 4 ప్రభాతవార్త: సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లిలో వివేక్ నగర్ యూనియన్‌బ్యాంక్ వీధిలో ప్రముఖ సాహితీవేత్త చిక్కారామదాసు, చిక్కా రవికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలు ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జూన్ 30వ తేదీ వరకు శాలువలు, జ్ఞాపికలు, అవార్డ్స్, షీల్డులు, క్రౌన్స్ తదితర వస్తూవులు ఉత్పత్తి ధరలకే విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి నాగేశ్వరరావు, మిద్దె సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుజాతి ఉన్నంతకాలం ఎస్పీబాలు గానం చిరస్థాయిగా నిలిచి ఉంటుంది

చిక్కడపల్లి, జూన్ 4 ప్రభాతవార్త: తెలుగుజాతి ఉన్నంతకాలం గానగంధర్వ ఎస్పీ.బాలసుబ్రహ్మణ్యం గానం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నళినీ మోహన్‌కుమార్, టిఎంబి బుచ్చిరాజు అన్నారు. బాగ్‌లింగంపల్లిలో ఆదివారం హైదరాబాద్‌లో స్థిరపడ్డ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గానగంధర్వ ఎస్పి.బాలసుబ్రహ్మణ్యం 77వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గాయనీ రమాదేవి, రాంగోపాల్, ప్రసాద్‌రావు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, అనూరాధ, పద్మ, సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నళినీ మోహన్‌కుమార్, టిఎంబి.బుచ్చిరాజు మాట్లాడుతూ నాలుగు తరాల హీరోలకు పాటలను పాడి భారత చలనచిత్రరంగంలోనే యశస్వీగా నిలిచిన మహానుభావులు ఎస్పీ.బాలు అని అన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎస్పీ.బాలు పాడిన పాటలను పాడి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు.

### గ్రూప్-1 ప్రిలీమ్స్ ప్రశ్నాపత్రాలు ఉచితంగా పంపిణీ

చిక్కడపల్లి, జూన్ 4 ప్రభాతవార్త: గ్రూప్-1 ప్రిలీమ్స్ పరీక్షకు సిద్దమవుతున్న అభ్యర్థులకు ప్రిలీమ్స్ మాదిరి ప్రశ్నాపత్రాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు కేపీసర్ యూపీఎస్సీ యూనివర్స్ చైర్మన్ కృష్ణప్రదీప్ వివరించారు. 6వ తేదీన ఉదయం 10 గంటలకు అశోక్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉన్న తమ అకాడమిలో ఈ పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రారంభిస్తారని, గ్రూప్-1 ప్రిలీమ్స్ రద్దైన నేపథ్యంలో నిరుదోనయగ యువతకు అండగా నిలవాలనే సంకల్పంతో సామాజిక బాధ్యతగా ఈ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

## ఆక్రమణలను వెంటనే తొలగించి ఫుట్‌పాత్ నిర్మాణాలు చేపట్టాలి

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**


అధికారులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, జూన్ 4, ప్రభాతవార్త : ఆక్రమణలను వెంటనే తొలగించి ఫుట్‌పాత్ నిర్మాణ, అభివృద్ధి పనులను చేపట్టాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం సనత్‌నగర్‌లోని లోథా అపార్ట్‌మెంట్ వద్ద మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. తమ అపార్ట్‌మెంట్ ముందున్న ఆక్రమణలను తొలగించి ఫుట్‌పాత్ నిర్మించడంతో పాటు గ్రీనరీని ఏర్పాటు చేయాలని మంత్రిని అపార్ట్‌మెంట్ వాసులు కోరారు. దీంతో స్పందించిన మంత్రి వెంటనే ఆక్రమణలను తొలగించాలని ట్రాఫిక్ పోలీసులకు, టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ నుండి ఫతేనగర్ ప్లై ఓవర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తయితే వాహనదారులు, ప్రజలు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అదేవిధంగా ఫతేనగర్ ప్లైఓవర్ విస్తరణ, సనత్‌నగర్ ఇండస్ట్రీయల్ ప్రాంతం నుండి అండర్ పాస్ నిర్మాణం కోసం 100 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఫతేనగర్ ప్లైఓవర్ పక్కన ఉన్న కొన్ని నిర్మాణాలను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి సేకరించిందని, వాటిని తొలగించిన అనంతరం ప్లైఓవర్ క్రింద కూడా రోడ్డు విస్తరణ జరిగి రాకపోకలకు ఎంతో సులువుగా సాగుతాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం పని చేస్తున్నామని అన్నారు. సనత్‌నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, జోనల్ కమీషనర్ రవికిరణ్, డిసి మోహన్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రమేష్, హార్టికల్చర్ డిడి శ్రీనివాస్, ఎలక్ట్రికల్ డిఇ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అన్నిరంగాల్లో ముందుకు దూసుకుపోతోంది

**డా. సముద్రాల వేణుగోపాలాచారి**


ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కార గ్రహీతలతో వేణుగోపాలాచారి, శ్రీనివాసగుప్త, షరీఫ్, జి.కృష్ణ తదితర అతిథులు

నాంపల్లి, జూన్ 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో ప్రగతి, విద్య ఆరోగ్యంతోపాటు రకరకాల సౌకర్యాలు అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందడం మనతోపాటు దేశం మొత్తం గమనిస్తోనే ఉందని, రాష్ట్రం పలురంగాల్లో దేశంలోనే నంబరుగా నిలవడం గర్వించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ప్రభుత్వం అన్నిరంగాల అభ్యున్నతికి పాటుపడుతున్న వేళ రాష్ట్రంలోని జి.కృష్ణ నేతృత్వంలోని శిఖరం ఆర్ట్స్ థియేటర్ వంటి ప్రైవేట్ సాంస్కృతిక, సామాజిక, సాహిత్య సేవాసంస్థలు ముందుకువచ్చి తమ వంతు బాధ్యతగా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ కళలు, కళాకారులను ప్రోత్సహించడం, వివిధరంగాల్లో నిష్ణాతులను గుర్తించి వారిని పురస్కారాలతో సత్కరించి మున్ముందు వారు మరింతగా తమతమ రంగాల్లో విశేష సేవలందించేందుకు కృషిచేయడానికి దోహదపడడం హర్షదాయకమని జి.కృష్ణను ఎంతగానో అభినందిస్తూ ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారాలందుకొంటున్న ప్రముఖులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్ది కాలంగా రాష్ట్ర అభివృద్ధి ప్రగతిని అట్టడుగు ప్రజలను ప్రతీఒక్కరికి విశదీకరించడానికే మూడువారాలపాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శిఖరం ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళా మందిరంలో టీవి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మహ్మద్ షరీఫ్ సభాధ్యక్షతన ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారాల ప్రదానోత్సవం, జయహో తెలంగాణ కళా ఉత్సవ్ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సముద్రాల వేణుగోపాలాచారి విశిష్ట అతిథి శ్రీనివాస్‌గుప్తా, గౌరవ అతిథులు అలీఖాన్, వెంకటరమణమూర్తి, మాగంటి ప్రసాద్‌బాబు, వీరభోగ వసంత రాయలు, పద్మారెడ్డి, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జి.కృష్ణ, రోహిత్‌కుమార్ తదితరులతో కలిసి వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖులను ఘ నంగా సత్కరించి ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారాలను ప్రదానంచేసి ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సభకుముందు నాట్య గురువులు దశరథ, విద్య, శైలజనా యుడుల శిష్యబృందంచే పలు శాస్త్రీయ నృత్యప్రదర్శనలు అత్యంత అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి.

## జిల్లాస్థాయి బ్యాట్మెంటెన్ పోటీల్లో బంగారు పతకం సాధించిన సమీక్షారెడ్డి

**శుభాకాంక్షలు తెలిపిన గండిపేట మండల నాయకులు**


ఉప్పల్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లాస్థాయి బ్యాట్మెంటెన్ పోటీలలో బంగారు పతకం సాధించిన మణికొండ సమీక్షారెడ్డి

నార్సింగి, జూన్ 4 ప్రభాతవార్త : ఉప్పల్‌లో గోర్ధన్ బ్యాట్మెంటెన్ అకాడమి నిర్వహించిన "రంగారెడ్డి జిల్లా బ్యాట్మెంటెన్ చాంపియన్‌షిప్-2023" పోటీల్లో గండిపేట మండలం మణికొండ గ్రామానికి చెందిన కొండకళ్ల సమీక్షారెడ్డి పసిడి పతకం సాధించి నిర్వాహకులతో శభాష్ అనిపించుకుంది. 14.సంవత్సరాల సమీక్షారెడ్డి అండర్-17. సింగిల్ విభాగంలో తలపడి విజేతగా నిలువడం పట్ల మణికొండ పుర ప్రముఖులు, గండిపేట మండల ప్రజా ప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సమీక్షారెడ్డి తాత కొండకళ్ల రామకృష్ణారెడ్డి మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్. తన కుమారుడు మధుసూదన్‌రెడ్డి కుమార్తె సమీక్షను బ్యాట్మెంటెన్ క్రీడలో రాణించేందుకు గత ఐదారేళ్లుగా ప్రోత్సహిస్తున్నారు. కుటుంబ పెద్దల అంచనాలకన్నా అధికంగా ఆమె ఆటపై పట్టు సాధిస్తూ వస్తుంది. కోర్టులో నిత్యం గంటల తరబడి సాధన చేస్తుంది. జిల్లా స్థాయి పోటీల్లో తనకన్నా పెద్ద వయసున్న క్రీడాకారులతో తలపడి పసిడి పతకాన్ని కైవసం చేసుకొని, తన సత్తాను చాటుకుంది. మరింత పట్టుదలతో సాధన చేసి రాష్ట్ర, జాయతీ స్థాయిలో రాణించేందుకు కష్టపడుతానని సమీక్షారెడ్డి తెలిపారు. ప్రముఖ బ్యాట్మెంటెన్ సీనియర్ కోచ్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశం తరపున ఆడే సత్తా సమీక్షకు ఉందని, ఆటోలో మరిన్ని మెళకువలు నేర్పిస్తామని తెలిపారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్యాట్మెంటెన్ ఆటలో మనుమరాలు సాధించిన పసిడి పతకం చూసి నేను ఎంతో గర్వ పడుతున్నానని తెలిపారు. సమీక్ష భవిష్యత్తులో భారతదేశానికి ఆడాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఆల్ ఇండియా స్విమ్మింగ్ మాస్టర్స్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గండిపేట మండల బీఆర్ఎస్ అద్యక్షులు నర్సిహ్మా, మాజీ ఎంపిపి మల్లేష్, బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్, నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ప్రవీణ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు సురేష్‌గౌడ్, బుద్దోలు శ్రీరాములు తదితరులు సమీక్ష ఘనత పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్సాహంగా సాగిన సైలెంట్ ఆర్మ్ డ్రిల్


సైలెంట్ ఆర్మ్ డ్రిల్ నిర్వహిస్తున్న స్పెషల్ పోలీస్ టీమ్

గచ్చిబౌలి, జూన్ 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సైలెంట్ ఆర్మ్ డ్రిల్ ప్రదర్శన ఉత్సాహంగా కొనసాగింది. ఆద్యంతం ఆసక్తికంగా కొనసాగిన ఈ ప్రదర్శనను సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో కొండాపూర్‌లోని ఏఎంబి మాల్ లో నిర్వహించారు. సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాల మేరకు 50 మంది స్పెషల్ పోలీస్ టీమ్ బ ృందంతో నిర్వహించిన ఈ ప్రదర్శన సందర్శకులకు కనువిందు చేసింది. స్పెషల్ పోలీస్ టీమ్ చేసిన మార్చ్ ఫాస్ట్, తుపాకులతో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిసిపి వెంకట్‌రెడ్డి, స్పెషల్ టీం ఇంచార్జ్ ఇన్స్‌పెక్టర్ సిద్దార్థ్ నాయక్, గచ్చిబౌలి ఎస్ఐ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పటిష్టమైన పోలీసు వ్యవస్థ ఉంది

**కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి**


ఖార్ఖానా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

బేగంపేట జూన్ 4,ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో శాంతి భధ్రతలు పటిష్టంగా ఉన్నాయని, తెలంగాణాలో ఉన్న బధ్రతను గమనించిన వ్యాపార వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు. తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఖార్ఖానా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఇన్స్‌పెక్టర్ రవీందర్ యాదవ్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు, వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు, పౌరులు ఉత్తర మండలం పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కంటోన్మెంట్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత ప్రతి పల్లె మొదలు, పట్టణం వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి బధ్రతను మరింత పటిష్టం చేయడం జరిగిందన్నారు. ఒకప్పుడు కనీస వసతులకు నోచుకోని పోలీస్‌స్టేషన్లు నేడు అత్యాధునికంగా మారాయన్నారు. తెలంగాణా బేవరేజీస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ మాట్లాడుతూ 2014కు ముందు పోలీస్ వ్యవస్థ ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉండేదని, నేడు రాష్ట్రంలోని పోలీసులకు అత్యాధునికమైన వాహనాలతో పాటు అత్యాధునికమైన వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఆధునిక టెక్నాలజీని సైతం అందుబాటులోకి తీసుకు రావడంతో వారు ప్రజలకు మరింత వేగంగా సేవలు అందించగలుగుతున్నారని ఇదంతా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కృషి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ డీసీపీ రఫిక్, ఏసీపీ సుధీర్, లాస్యనందిత, జక్కుల మహేశ్వరరెడ్డి, ఖార్ఖానా ఇన్స్‌పెక్టర్ రవీందర్‌యాదవ్, బొల్లారం ఇన్స్‌పెక్టర్ మాధవి, తిరుమల గిరి ఇన్స్‌పెక్టర్ శ్రవణ్‌కుమార్, ఎస్సైలు, సిబ్బంది, విధ్యార్థినీ, విధ్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 111ను పునరుద్ధరించాలి

**పర్యావరణవేత్త ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి**


మానవహారంలో ప్రసంగిస్తున్న పర్యావరణవేత్త దొంతి నరసింహారెడ్డి

ధర్నాచౌక్, జూన్4, ప్రభాతవార్త: జీవోనెండర్ 11 రద్దు ఫలితంగా జంట నగరాలకు వరదలు ముంచుకొచ్చే ప్రమాదం ఉందని, తక్షణమే ప్రభుత్వం జీవో నెంబర్ 111 ను పునరుద్ధరించాలని పర్యావరణవేత్త ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై హైదారబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో సేవ్ హుస్సేన్ సాగర్, సేవ్ హైదరాబాద్ నినాదంతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ హుస్సేన్ సాగర్, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ లాంటి చెరువులను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. ప్రముఖ పర్యావరణ వేత్త సాగర్ ధారా మాట్లాడుతూ హుస్సేన్ సాగర్‌లో కాలుష్యంతో ప్రమాదకారిగా మారిందని, ఈ సాగర్‌లో చేరే కాలుష్యాలను అరికడితే క్రమంగా హుస్సేన్ సాగర్‌ను కాలుష్యరహితంగా మార్చవచ్చునని అన్నారు. ప్లాస్టిక్ కాలుష్యంపై పోరాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రాలు సైతం కాలుష్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం సదస్సులు, సెమనార్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సంస్థ నాయకులు డాక్టర్ కంటే సాయన్న, హైదరాబాద్ జిందాబాద్ ప్రధానకార్యదర్శి కే.వీరయ్య, సంయుక్తకార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, నాయకులు పి.శ్రీనివాసరావు, నగేష్, రాజమౌళి, మోహన్, మాధవి, మోహన్ నాయుడు, నాగేశ్వరరావు, సైదులు, గోపాల్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఉచిత విద్యా కోసం అడ్మిషన్లు పంపిణి అందజేస్తున్న గడ్డం శ్రీనివాస్‌యాదవ్

## ఉచిత విద్యను అందించేందుకు దరఖాస్తులు అందజేత

బేగంబజార్, జూన్ 4 ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్, డిగ్రీ, పిజి కోర్సుల్లో మూడవ దఫా ధరఖాస్తులను గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో అందచేశారు. విద్యాశాఖ ఫలితాల తరువాత మొదటి, రెండవ, మూడ ధపా కూడా ఉచితంగా విద్యను అందించేందుకుగాను ఇంటర్, డిగ్రీ, పిజి విద్యార్థినీ, విద్యార్థులకు ధరఖాస్తులను అందచేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. జాంబాగ్ డివిజన్ పరిధి లోని పూసల బస్తీకి చెందిన పలు వురు విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులు గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### 4వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా : మన్నె క్రిషాంక్


4వ వార్డు పికెట్ బస్తీ నిద్రలో ప్రసంగిస్తున్న మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, జూన్ 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 4వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ తెలిపారు. 4వ వార్డు పికెట్ లక్ష్మి నగర్‌లో నిర్వహించిన 11వ బస్తీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిషాంక్ మాట్లాడుతూ పికెట్ లక్ష్మి నగర్‌లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న ఇండ్ల స్థలాల పట్టా, లక్ష్మి నగర్‌లో ఆర్టీసి బస్సుల పునర్ ప్రారంబానికి, ట్రాన్స్ ఫార్మర్మర్ల ఏర్పాటుకు తనవంతు కృషి చేసిస్తామన్నారు. ఈ నెల 9వ తేదీన మట్‌పోర్ట్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎం.అశోక్, జ్ఞానేశ్వర్, జైయ్‌కుమార్, బాస్కర్, రంగారామ్, సాయి, వినీత్, సతీష్, కిషోర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య



నాంపల్లి, జూన్ 4 ప్రభాతవార్త : హైదరాబాద్ (నాంపల్లి) జీఆర్‌పి పరిధిలోని నేచర్ క్యూర్ ఆస్పత్రి ఫతేనగర్ రైల్వేస్టేషన్ల మధ్య ఒక గుర్తు తెలియని యువకుడు ఆదివారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ నరసింహారావు తెలిపిన వివరాల్లోకి వెళితే నేచర్ క్యూర్ ఆస్పత్రి ఫతేనగర్ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్ నంబరు 177/8/10 వద్ద డౌన్‌లైన్‌లో రైలుపట్టాలపై పడుకొని ఆత్మహత్యకు పాల్పడగా మృతుడి శరీరం నడుము వరకు తెగి రెండుభాగాలుగా వేరుపడి తీవ్ర రక్తశ్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 25-30 సంవత్సరాలు. ఎత్తు 5.6 అడుగులు. కోలముఖం, నల్లజుట్టు. ఛాతీమీద పుట్టుమచ్చ, ఎడమ చేతిమీద హిందీలో మపచ్చబొట్టు ఉంది. మృతదేహానికి పంచనామా చేసి పోస్టుమార్టం అనంతరం ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కోసం జీఆర్‌పి నాంపల్లి రైల్వే పోలీసుస్టేషన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ నరసింహారావు మొబైల్ నంబరు 9000394635/ ఎస్ఐ 9848343544లో సంప్రదించవచ్చునని తెలిపారు.

### ఎగ్జిబిషన్ మైదానంలో లింగాయత్‌ల మహా సభ



నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన సభలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

గోషామహల్, జూన్ 4 ప్రభాతవార్త : నాంపల్లి ఎబ్జిబిషన్ మైదానంలో ఆదివారం లింగాయత్ మహా సభ జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రాలకు చెందిన పెద్ద ఎత్తున లింగాయత్‌లు నాంపల్లి ఎగ్జబిషన్ గ్రౌండ్‌లో జరిగిన మహాసభ, ర్యాలీలో పాల్గొన్నారు.


సుల్తాన్‌బజార్ ప్రసూతి ఆసుపత్రిలో రోగి సహాయకులకు తెలంగాణ బజరంగ్ సేనా ఆధ్వర్యంలో ఆదివారం అల్పాహారం పంపిణీ చేస్తున్న ఎన్నార్ లక్ష్మణరావుగుప్తా, టి సూర్య, మనోజ్, ప్రవీణ్‌యాదవ్, బాలాజీ, రాజారాం, ఆనంద్‌కాజల్



వివాహ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి కెసిఆర్

## ఎమ్మెల్యే కూతురు వివాహానికి సిఎం కెసిఆర్ హాజరు

**శంషాబాద్ జూన్ 4,ప్రభాతవార్త :** పరకాల శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కూతురు వివాహం శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిధిలోని జిఎంఆర్‌లో శనివారం రాత్రి ఘనంగా జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయనతోపాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలువురు మంత్రులు శాసన సభ్యులు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అర్హులైన వారికే డబుల్ బెడ్ రూం ఇళ్లు

### సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్



కీసరలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

**కీసర, జూన్4, ప్రభాతవార్త:**

డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులైన వారికే ఇవ్వడం జరుగుతుందని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ అన్నారు.ఆదివారం కీసర కళ్యాణ మండపంలో గ్రామసభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని వన్నిగూడ, నూకలగూడెం, కీసరదాయర,కీసరగుట్ట,రెడ్డిగూడెంల నుండి చాలా మంది డబుల్ బెడ్ రూం ఇండ్లకు ధరఖాస్తు చేసుకున్నారన్నారు.కానీ అందులో నుండి అర్హులైన 219 మందిని అధికారులు గుర్తించినట్లు తెలిపారు.ధరఖాస్తు చేసుకున్న వారి జాబితాలో ఇండ్లు ఉన్నవారి పేర్లు సగంకు పైగా ఉన్నారని.అసలు అర్హులైన వారికి కేటాయించాలని గ్రామస్తులు సర్పంచ్‌కు తెలియజేశారు.రెండు,మూడు రోజుల్లో లాటరీ పద్దతి ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి త్వరలో మంత్రి మాల్లారెడ్డి ఆద్వర్యంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. వైస్ ఎంపిపి సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,ఆర్ఐలు కిషోర్,విజయ్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



దమ్మాయిగూడ మున్సిపల్ 5వ వార్డులో ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్

**కీసర, జూన్4, ప్రభాతవార్త:**

ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్ అన్నారు. ఆదివారం వార్డులోని పోచమ్మ దేవాలయం వద్ద సాయి మల్టీస్పెషాలిటీ హస్పిటల్ దంత వైద్య ఉచిత వైద్య శిబిరాన్ని ఆమే ప్రారంభించారు.ఈ సందర్భంగా నిరుపేదలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సాయి మల్టీస్పెషాలిటీ హస్పిటల్ వారిని ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు ప్రత్యేకంగా అభినందించారు.ఇంకా చాలా సార్లు ఇలాంటి నిరుపేద ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని కోరారు.డాక్టర్ సంజయ్, నాయకులు వంశీక్రిష్ణ చారీ,నర్సింగ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

### ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి




మంచినీటి, ఆర్ఓ ప్లాంటును ప్రారంభిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

**కడ్తాల్,జూన్ 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోవిందాయిపల్లి తండాలో త్రాగునీటి (ఆర్ఓ)వాటర్ ప్లాంట్‌ను ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసి, ఆదివారం తండా ప్రజలతో కలిసి ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసి, ఆదివారం తండా ప్రజలతో కలిసి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. తండా ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించడానికి, ప్రజారోగ్యం కోసం నియోజకవర్గంలోని ప్రతి పల్లెన వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా విద్య, వైద్యం, ఉపాధే లక్ష్యంగా పని చేస్తున్నామని అదేవిధంగా తండాలో ఉన్న హనుమాన్‌గుడి అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన రాఘవేందర్‌రెడ్డికి అపూర్వ ఘన స్వాగతం పలికారు. తండా నాయకులు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి మీరు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు భాస్కర్, సేవ్,మోహన్, తండా పెద్దలు శత్రునాయక్, నిరంజన్, రూప్‌సింగ్, బాల్య బావోజీ, రాంనుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, యువకులు మల్లేష్‌నాయక్, శివ, దేవా, మహిళలు, గ్రామస్తులు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ ఏర్పాటు పట్ల హర్షం

**షాద్‌నగర్, జూన్ 4, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం పుల్చర్లకుంట తండా వాసులు తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నమని గతంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన వీర్లపల్లి శంకర్ ఆ గ్రామానికి రూ.2లక్షల 60వేలతో వాటర్ ఫిల్టర్, రూ.70 వేలతో వీధి లైట్లను ఏర్పాటు చేయించి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడంటూ వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ బాలరాజు



సురక్ష దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి.కొండల్ రెడ్డి తదితరులు



పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ అప్పయ్య

# మూడోరోజు దశాబ్ది ఉత్సవాలు

## ఘనంగా సురక్ష దినోత్సవ కార్యక్రమం, పాల్గొన్న ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు

### ధారురులో..

**ధారుర్, జూన్4,ప్రభాతవార్త :**దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ధారుర్ మండల కేంద్రం,నాగసముందర్ గ్రామా లలో సిఐ అప్పయ్య,ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ సురక్ష దినోత్సవం నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని,స్నేహ పూర్వక విధానాలను సిఐ అప్పయ్య,ఎస్సై సంతోష్ కుమార్ ప్రజలకు వివరించారు.సిఎం కెసిఆర్ పోలీస్ స్టేషన్‌లకు పెట్రోల్ కార్స్,బ్లూ కోల్ట్ బైక్‌లు అందించడం వలన నేరం, గొడవలు జరుగుతుందని సమాచారం అందిన వెంటనే అతికొద్ది సమయంలో నేర స్థలానికి చేరు కొని నేరం జరగకుండా నివారిస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ చేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రెడ్యా నాయక్, హరీష్, శివ, కృష్ణ, వినోద్,వార్డుమెంబర్ మొగులప్ప, అనిల్ కుమార్, శ్రీనివాస్,రమేష్,గ్రామప్రజలు ,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### తలకొండపల్లిలో..

**తలకొండపల్లి జూన్4,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు పోలీస్ శాఖ వారిచే నిర్వహించిన సురక్ష దినోత్సవం కార్యక్రమం విజయవంతమైంది.తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో సురక్ష దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతినిత్యం పోలీసులు సమాజ హితం కోసం పని చేస్తారని ఏలాంటి సంఘటన జరిగిన వెంబడే పోలీసులు స్పందించి రక్షిస్తారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎస్సై వెంకటేష్,ఎఎస్ఐ నరసింహ శెట్టి,సర్పంచ్‌లు పెరుమాళ్ల లలిత జ్యోతయ్య,గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జోలం రమేష్,వెంకటయ్య,విజయ్,కుమార్ రెడ్డి ఉన్నారు.

### కొత్తూరులో..

**కొత్తూర్, జూన్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం కొత్తూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ బాలరాజు ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా వారు స్థానిక ప్రజలకు పోలీస్‌స్టేషన్ విధి విధానాలు, కార్యకలపాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషి ప్రజలతో స్నేహపూర్వక విధానాన్ని సమర్ధవంతమైన సేవలను ప్రజలకు వివరించారు. టెక్నాలజీ సాయంతో త్వరితగతిన కేసులను చేదించే ప్రక్రియ తదితర విషయాలపై వారు వివరించారు. అంతకుముందు ఉదయం శంషాబాద్ నుండి షాద్‌నగర్ వరకు పోలీస్ వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ రూరల్‌లో..

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 4, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఫ్రెండ్లి పోలీస్ విధానంలో దేశంలోనే తెలంగాణ పోలీస్‌లు నంబర్‌వన్ స్థానంలో ఉన్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీ హాలులో రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోచారం ఐటీ కారిడార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సురక్ష దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ హాజరై మాట్లాడుతూ శాంతి భద్రతల కొరకు పోలీస్‌లు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మన భద్రత కొరకు నిరంతరం పనిచేసే పోలీస్‌లకు ప్రజలు నేర నియంత్రణలో సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, ఎస్. సాయిరెడ్డి, ఎస్సై శివకృష్ణ, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, తిలక్‌నాయక్, సంతోశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఎదులాబాద్‌లో..

**ఘట్‌కేసర్, జూన్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో రైతుదినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండోరోజు వ్యవసాయ, రెవెన్యూశాఖల అధికారుల ఆధ్వర్యంలో రైతుదినోత్సవం జరిపారు. ఈసందర్భంగా బాబుజగ్జీవన్‌రాం విగ్రహం నుంచి రైతువేదిక వరకు ఐదు ట్రాక్టర్లతో బ్యాండ్‌మేళాలు, బోనాలతో ర్యాలీ నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలపై మాట్లాడారు. ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాలో ఫసల్‌బీమా యోజన పథకాన్ని అమలు చేస్తున్నా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకపోవడంతో ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్ట పోయిన రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా రైతులు మాత్రం ధనవంతులు కావడం లేదని వారి సమస్యలు తీరడం లేదని వాపోయారు. రైతు వేదికలో ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్ తదితర కార్యక్రమాలపై పోస్టర్లు, బ్యానర్ల, కరపత్రాల ద్వారా రైతులకు తెలియజేసి వ్యవసాయాధికారులు వివరించారు. కాగా అంకుశాపూర్ ఎంపిటిసి సభ్యురాలు శోభారాణి రైతుల సమస్యలపై మాట్లాడుతుండగా సొసైటీ డైరక్టర్ ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కుమార్‌లు అడ్డుతగులుతూ వాగ్వివాదానికి దిగారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి, వ్యవసాయాధికారి ఎం.ఏ.బాసిత్, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, చిలుగూరి మంకయ్య, సర్పంచ్ కాలేరు సురేశ్, ఎంపిటిసి సభ్యురాలు కందుల సరళ కుమార్, కొమ్మిడి శోభారాణి, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, ఏఇఓ సురేశ్‌రెడ్డి, సహకార సంఘం డైరక్టర్లు గ్యార వెంకటేశ్, రేసు లక్ష్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, వర్త్య మహేందర్, జిల్లాల పోచిరెడ్డి, గ్రామ రైతుబంధుసమితి సమన్వయకర్త కొమిరెడ్డి ఇంద్రారెడ్డి, మండల సమితి సభ్యులు, వార్డుసభ్యులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### పెద్దముల్‌లో..

**పెద్దముల్,జూన్ 04,ప్రభాతవార్త:** శాంతి భద్రతలు ఎక్కడ ఉంటే అభివృద్ధి అక్కడే వేగవంతంగా ఉంటుందని, శాంతి భద్రతల రక్షణకు తెలంగాణ రాష్ట్రం పెట్టింది పేరని ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని పెద్దముల్,మంబాపూర్ గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా సురక్ష దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అభివృద్ధి ఉద్యమంలా కొనసాగుతుందని అన్నారు. ఒక ప్రాంతంలో అభివృద్ధి జరగాలంటే శాంతి భద్రతలు ఎంతో ముఖ్యమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్దించక సాంకేతిక పరంగా పోలీస్ శాఖ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.మహిళలు నేడు అర్ధరాత్రి కూడా వారి గమ్యస్థానా లకు చేరుకుంటున్నారంటే శాంతి భద్రత లు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు.పోలీస్ వ్యవస్థలో ఎంతో సాంకేతిక,విప్లవాత్మక మార్పులు వచ్చాయని అన్నారు.నాడు చేతుల్లో లాఠీలు,ఆయుధాలు పట్టుకున్న చేతులతో నేడు ల్యాప్ టాప్‌లు పట్టుకొని నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజలల్లో ఫ్రెండ్లీ పోలీస్ ముఖ్యభాగం అయిపోయిందన్నారు.ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు.ఆపద సమయంలో 100 డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని,అందుకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు పోలీసులకు ఎల్లవేళలా సహకరిస్తే,వారికి కూడా తమ సహాయ సహకారలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మప్ప,మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్ నారాయణ రెడ్డి,ఎంపిటిసి వై శ్రీనివాస్,పంచాయతి కార్యదర్శి సంజీవ్,మాజీ సర్పంచ్ ప్రకాశం,నాయకులు ముజీబ్,ఇబ్రహీం, ఏసు, వెంకటయ్య, ఉపాధి హామి సిబ్బంది అంజయ్య,ఎఫ్ఎ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

### షాద్‌నగర్‌లో..

**షాద్‌నగర్, జూన్ 4, (ప్రభాతవార్త) :** కేశంపేట మండల కేంద్రంలో స్థానిక ఎస్సై ధనుంజయ్ ఆధ్వర్యంలో ఆదివారం సురక్షా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ పోలీస్ శాఖ దేశానికే తలమానికంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో పోలీస్ శాఖ ఎంతో పురోగతి సాధించిందన్నారు. షీ టీమ్స్, షీ క్యాబ్స్ వంటి వినూత్న ఆలోచనలతో ఆడబిడ్డల రక్షణకి భరోసానిస్తుందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన షీటీమ్స్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ఆమె కొనియాడారు. అంతకుముందు మండల కేంద్రంలోని పలు వీధుల్లో పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, ఎంపీడీఓ శరత్‌చంద్రరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ గండ్ర జగదీశ్వర్‌గౌడ్, సర్పంచి టి.వెంకట్‌రెడ్డి, కొత్తపేట సర్పంచి నవీన్‌కుమార్, పాపిరెడ్డిగూడ సర్పంచి తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, ఇప్పలపల్లి సర్పంచి తోట ఆంజనేయులు, బైర్‌ఖాన్ సర్పంచి కృష్ణయ్య, తిరుమల్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, వెంకటయ్య, ధనరాజ్‌రెడ్డి, కొత్తపేట డీప్యూటీ సర్పంచి నరేష్, మటమ్ శేఖర్, జగన్‌రెడ్డి, నక్క గోపాల్, సాజిద్, జావేద్, మురళీ యాదవ్, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### శంకర్‌పల్లిలో..

**శంకర్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త:** నిత్యం ప్రజారక్షణలో ఉంటూ, శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీసు సిబ్బందికి ప్రజలు ఎల్లవేళలా సహకరించాలని శంకర్‌పల్లి సిఐ ప్రసన్నకుమార్ అన్నారు. రాష్ట్ర అవతవరణ, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సురక్ష దినోత్సవం నిర్వహించారు.శంకర్‌పల్లి పట్టణంలో సిఐ ఆధ్వర్యంలో స్థానికులు, విద్యార్థులు, యువతతో కలిసి సురక్ష దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతలు, నేరాల అదుపునకు అనేక సాంకేతిక అంశాలు దోహదప డుతున్నాయని అన్నారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను అదుపు చేయడం మరింత సులభతరం అయ్యిందని అన్నారు. ప్రజా సహకారం ఉంటే మరింత పటిష్టంగా పోలీసుల సేవలు అందుతాయని తెలిపారు. ఈ ర్యాలీలో ఎస్ఐలు క్రిష్ణ, సంతోష్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.



మండలం ఎదులాబాద్‌లో జరిగిన రైతుదినోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



మంబాపూర్ గ్రామంలో మాట్లాడుతున్న ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి



కేశంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, తదితరులు



శంకర్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

## శాంతిభత్రల నియంత్రణలో తెలంగాణ పోలీస్ భేష్

### సురక్షదినోత్సవంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య



పోలీస్ శాఖ రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను వీక్షిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, సిఐ లక్ష్మీరెడ్డి తదితరులు

**మొయినాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:** శాంతిభద్రతల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించిన సురక్ష దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మొయినాబాద్ సిఐ లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌పై ప్రదర్శించగా ఎమ్మెల్యే ఆ ఫిల్మ్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను ఎంతో పటిష్టం చేసిందని అన్నారు. మహిళా భద్రతకు షీటీంలు ఏర్పాటు, పోలీసులకు నూతన వాహనాలను సమకూర్చుడం వంటి సౌకర్యాలు ఎన్నో కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సిఐ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ పోలీస్ అనేది ఉద్యోగం కాదని అది ఒక బాధ్యత అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం పోలీసులకు ఎన్నో సౌకర్యాలు కల్పించిందని తెలిపారు. పోలీసులంతా తాము చేస్తున్నది ఉద్యోగంగా కాకుండా భాధ్యతగా భావించి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గునుగుర్తి నక్షత్రం, జడ్పీటిసి కాలె శ్రీకాంత్, చేవెళ్ల ఆర్డీవో వేణుమాధవరావు, ఎస్ఐలు ప్రణయ్‌తేజ, శిరిష, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, మోత్కుపల్లి సర్పంచ్ కె.రత్నం, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పరమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేఎన్‌పిఎస్ కొడంగల్ మండల నూతన కమిటీ

**కొడంగల్,జూన్ 4ప్రభాతవార్త** కుల నిర్మూలన పోరాట సమితి(కేఎన్‌పిఎస్) అద్వర్యంలో ఆదివారం కొడంగల్ మండల్ మహాసభల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కొడంగల్ మండల అధ్యక్షులుగా ఇందనూర్ అంజి,ఉపాధ్యక్షులుగా కస్తూర్‌పల్లి ఎం.కాశప్ప,ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి ఎం.మహేష్,సహాయ కార్యదర్శిగా రుద్రారం జి.బసంత్,కోషాధికారిగా కస్తూర్‌పల్లి అశోక్,సభ్యులుగా కొడంగల్ వెంకటయ్య,బి.అనంద్,బందెప్ప, పకీరప్ప,భీమప్ప,వెంకటప్ప, ఆశప్ప, చిన్నప్ప, అంజి సామెల్,ప్రకాష్,నరసింహలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జయరాజ్,ప్రధాన కార్యదర్శి బి.అభినవ్,సహాయ కార్యదర్శి అలవేలు,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఏ.చంద్రప్ప, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మీనారాయణ,మహబుబ్‌నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్యలతో పాటు బొంరాస్‌పేట్ మండల కేఎన్‌పిఎస్ నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

**శంకర్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులోని ఒక ఫామ్ హౌస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 2003 2004 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులంతా అక్కడకు చేరుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఆనాటి జ్ఞాపకాలను వారంతా నెమరు వేసుకున్నారు. ఎక్కడెక్కడో పని చేస్తూ తమ పనిపాటల్లో నిమగ్నమైన వారంతా ఒకచోటకు చేరడంతో వారంతా ఆటపాటలతో గడిపారు. ఇలా కలుసుకోవడం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

## నేడు నూతన మోకిలా పోలీస్ స్టేషన్ ప్రారంభం

**శంకర్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కొత్త పోలీస్ స్టేషన్ల ఏర్పాటులో భాగంగా మోకిలాలో కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటయ్యింది. ఈ కొత్త పోలీస్ స్టేషన్‌ను సోమవారం ప్రారంభించనున్నట్లు సిఐ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీసుల సేవలు మరింత దగ్గరయ్యాయని అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కాకముందు శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మోకిలా, పిల్లిగుండ్ల, దొంతన్‌పల్లి, గోపులారం, మహారాజ్ పేట్‌లతో పాటు గతంలో నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మిర్జాగూడ, జన్వాడ, మియా ఖాన్ గడ్డ గ్రామాలు ఉండేవని, ఇవన్నీ ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చేరాయని ఆయన తెలిపారు. ఈ కొత్త పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించినట్లు తెలిపారు.

## ఫార్మాసిటీ మొదటి మెట్టుగా ఫార్మా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం

**యాచారం, జూన్ 4 ప్రభాతవార్త** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రీన్ ఫార్మాసిటీకి కట్టుదిట్టమైన భద్రత కోసం 20 గ్రామాలను కలుపుకుని యాచారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, డిసిపి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఫార్మాసిటీకి ప్రథమంగా పోలీస్ రక్షణ వ్యవస్థ ఏర్పాటు జరపడం శుభపరిణామమన్నారు. ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సర్పంచ్ చిగురింత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో విజయలక్ష్మి, డిటి ప్రవీణ్‌కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కొడవకంటి రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ హబీబుద్దీన్, మేడిపల్లి ఎంపిటిసి శివలీల రమేష్, మాజీ సర్పంచ్ పాశ్చ భాష, డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, నాయకులు బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, వత్యవత్ రాజునాయక్, ఎఎంసి డైరెక్టర్ తలారి మల్లేష్ పాల్గొన్నారు.

## రైతు బందుకు పేర్లు నమోదు చేసుకోవాలి

**శంకర్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలం సీజన్‌కి రైతులు పంట పెట్టుబడి సహాయం కోసం కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని శంకర్‌పల్లి మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతు బీమా కోసం ఈ నెల 15వ తేదీ నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ దరఖాస్తులు మండలంలోని మహాలింగాపురం, పరివేద, ఎలువర్తి, మోకిలా రైతు వేదికల వద్ద తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏరువాక పౌర్ణమికి గోవులకు పూజలు

**శంకర్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త:** ఏరువాక పూర్ణిమ సందర్భంగా శంకర్‌పల్లి మండలంలోని అంతప్పగూడ గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున బ్రహ్మానంద ఆశ్రమంలో ఉన్న గోవులకు ఆశ్రమవాసులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా రైతు లక్ష్మికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్‌కుమార్ మాటట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం పాటుపడాలని కోరారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించి రైతులకు మేలు చేయాలని అన్నారు. రాత్రి పగలు కష్టపడి పని చేసే అన్నదాతలకు మనమందరం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ వి.వీరేంద్రాచారి, సభ్యులు భాస్కర్‌రెడ్డి, శేఖర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

### వార్డు సభ్యురాలిని పరామర్శించిన మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, జూన్ 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు మంజుల అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదివారం ఆసుపత్రిలో మంజులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుట పడే వరకు జాగ్రత్తగా ఉండాలని మందులు వాడుతూ వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు షోయబ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మస్కు నర్సింహ, మండల నాయకులు మోటె శ్రీశైలం, చిత్తారి, సామ నర్సింహ, షకీల్, సంజీవ, శ్రీరాములు, అశ్వక్, హమీద్, ప్రసాద్, మణికాంత్, ఆకాష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచమ వార్షికోత్సవ వేడుకలు

**యాచారం, జూన్ 4 ప్రభాతవార్త** మండల పరిధిలోని నందివనపర్తిలోని ఓంకారేశ్వరస్వామి, శ్రీ కోదండరామస్వామి, శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారి దేవాలయాల పంచమ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఆలయ ప్రాంగణంలో నేడు స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు నిరా్వహకులు తెలిపారు.



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని రోగులకు మందు గోలీలు అందజేస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి

## ఉచిత వైద్యశిబిరంలో 185 మందికి వైద్యసేవలు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో 185 మందికి వైద్యసేవలు అందించినట్లు ఆ సంస్థ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కత్తిరించి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నీలిమ ఆస్పత్రి వారు ఇక్కడి ప్రజలకు పలు రకాల వైద్యసేవలు అందిస్తున్నారని వీటినన్నింటిని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు బెజ్జంకి హరిప్రసాద్‌రావు, చింతల రాజశేఖర్ రావు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ర్యాలీ



ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు

**ఘట్‌కేసర్, జూన్ 4, ప్రభాతవార్త:** బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈనెల 3 నుంచి 9 వరకు ప్రత్యేక నమోదు డ్రైవ్‌లో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింకి వెళ్లి పిల్లలను గుర్తించి బడీలో చేర్పించాలని విద్యాశాఖ ఆదేశించింది. ఉదయం 7 గంటల నుంచి 11 గంటలకు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు బ్యానర్ ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని పలు కూలీలు నివసించే కాలనీకి వెళ్లి కూలీలతో మాట్లాడి తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో పిడి వినోద్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మోహన్, టీచర్లు రాధిక, సంతోష్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనా పూజలు

**-ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి**




శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం

**ఘట్‌కేసర్, జూన్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో ఈనెల 5 నుంచి 8 వరకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు కంట్ల వంశస్తులు తెలిపారు. చండీఉపాసకులు రేవల్లి రాజుశర్మ వైదిక బృందం ఆధ్వర్యంలో ప్రతిష్టాపన జరుగుతుందని ఈమేరకు ఆలయంలో హోమ, యజ్ఞ పూజలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈనెల 5న విగ్రహాలను గ్రామంలో ఊరేగిస్తామని, ప్రతి ఇంటి వద్ద టెంకాయ, పసుపు కుంకుమ, పూలతో స్వాగతం పలికి నీళ్ల బిందెలతో సాకపట్టాలని వారు కోరారు. ఈనెల 6న వేదస్వస్తి, మహాగణపతిపూజ, పుణ్యాహావచనం, పంచగవ్య ప్రాశణం, రక్షాకంకణధారణం, ఋత్విక్‌వరణ, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, అఖండదీపారాధన, అంకురోపణం, మాతృకా (వాస్తు యోగిని క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర) ప్రధాన కళశస్థాపణం, అవాహనపూజలు, అగ్నిప్రతిష్టా, యంత్ర ప్రారంభం, గణపతిహోమం, పర్యగ్నీకరణ హోమం, విశేషజాలాధివాసం, 7న విశేష ధాన్యాధివాసం, 108 మృత్తికా కళశాలతో మహాస్నపణం, జీవతత్వకళాప్రాణన్యాస హోమాలు, రుద్ర పంచసూక్త హోమాలు, ప్రతిష్టా హోమాలు, విశేషంగా శయ్యాధివాసం, ఫల, పుష్ప, వస్త్రాధివాసాలు, రాజోపచారాలు జరుగుతాయని తెలిపారు. 8న హోమాలు, పరిపూజలు, గర్తపూజలు, గర్తన్యాసం, యంత్రప్రతిష్ట శ్రీభ్రమరాంబికా, గణపతి, సుబ్రమణ్య, శ్రీచక్ర, శ్రీవీరభద్ర, సింహావాహన, శ్రీజ్ఞాన సరస్వతీ, శ్రీఆంజనేయ, నవగ్రహ, జీవధ్వజస్తంభ, బలిపీఠ, శిఖర దేవతల యంత్ర ప్రతిష్టా, విగ్రహ ప్రతిష్టా, ప్రాణప్రతిష్ట, అష్టబలి, మహాబలి, పూర్ణాహుతి, కుంభాబిషేకాలు, గోదర్శనం, వేధశీర్వచన ం, బ్రహ్మణసత్కారం, స్వస్తివాచనం, మధ్యాహ్నం 1 గంటకు భ్రమరాంబిక సమేత శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం, సాయంత్రం అద్భుత శ్రీవీరభద్రసేవ శ్రీఇప్పలపల్లి భరత్‌చే అన్నదానం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ధర్మకర్తలు కోరారు.

## సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తాం

**రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

రేషన్ డీలర్లతో గత నెల 22న ప్రభుత్వం, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో జరిపిన చర్చల్లో ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఈనెల 3 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లామని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రాధా శంకరయ్య, ఉపాధ్యక్షుడు వంగరి నాగ రాజు, జిల్లా అధ్యక్షుడు కూర ప్రకాష్ తెలిపారు. జిల్లా కేంద్రంలో అది వారం సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. అతి తక్కువ కమీషన్లతో బతకలేక వదిలి వెళ్లలేక అధిక వడ్డీలకు అప్పుతెచ్చి రేషన్ షాపులను నడుపుతున్నామన్నారు. రేషన్ డీలర్లు ఆరోగ్య, పని భద్రత లేదన్నారు. ఎంఎల్‌సిపాయింట్ల నుంచి వచ్చే ప్రతి బస్తాకు 1 కిలో నుంచి 3 కిలోల బియ్యం తూకంలో తక్కువగా వసు_న్నాయని చెప్పారు. దిగు మతి చార్జీలు సైతం తామే భరిస్తున్నామన్నారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనం గ్రామీణ ప్రాంతాలో రూ.30 వేలు, పట్టణ ప్రాంతాలలో రూ. 40 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే డీలర్లకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని చెప్పారు. శాశ్వత అథరైజేషన్ ఇవ్వాలన్నారు. కారుణ్య నియామకాలు 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు. చనిపోయిన డీలర్ల దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. రేషన్ డీలర్లు చేపట్టిన సమ్మెకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. సమావేశంలో మహ్మద్ అంకుషావళి, మౌనయ్య, పోగుల వీరేశం, అశోక్, మల్లేశం, అనుముల శివప్రసాద్, లింగారెడ్డిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చింత సందీప్, భానుప్రకాష్, అనితరెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

# తెలంగాణలో పోలీసు శాఖనే నంబర్ వన్

**-ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ కర్తవ్యం**
**-శాంతి భద్రతల పరిరక్షణకు తమ ప్రాణాలైన అర్పిస్తాం**
**-చేవెళ్ళ ఆసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ వెల్లడి**



సురక్ష దినోత్సవంను పురస్కరించుకుని పోలీస్ శాఖ సేవలను వివరిస్తున్న చేవెళ్ళ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్

**చేవెళ్ల, జూన్ 4, ప్రభాతవార్త** తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తరువాత శాంతిభద్రతలను కాపాడటంలో తెలంగాణ పోలీసులు నంబర్‌వన్‌గా నిలిచారని చేవెళ్ళ ఆసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చేవెళ్ల పోలిస్ స్టేషన్‌లో సురక్ష దినోత్సవంను నిర్వహించారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పోలీస్ స్టేషన్ ను పూర్తిగా సందర్శించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఆసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ పోలీసు శాఖను మరింత పటిష్టం చేశారన్నారు. నేరం జరిగినే వెంటనే సంఘటన స్థలంకు చెరుకునే విధంగా పోలీసులకు వాహనాలను సమకుర్చారన్నారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రక్షక్ వాహనాలతో పాటు మొబైల్ వాహనాలను, పెట్రోలింగ్ వాహనాలను అందించి ప్రజలకు మరింతగా పోలీసుల సేవలు విస్తరించారన్నారు. జనభాకు అనుకుంగా పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేసి, నూతనంగా పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడంతోపాటు పాత పోలీస్ స్టేషన్‌ల స్థానంలో నూతనంగాపోలీస్ స్టేషన్ భవనాలను నిర్మాణం చేపట్టిన ఘనత తెలంగాణ ప్రభుత్వంకు దక్కిందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నాన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే పోలీసుల కర్తవ్యంగా 24 గంటలు విధులు నిర్వహిస్తున్న శాఖ కేవలం పోలీసు శాఖ ఒక్కటేనన్నారు. ప్రజల కోసమే మెమున్నామంటూ ఫ్రేడ్లీ పోలీసులుగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెల్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, సిఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రాజ్‌కుమార్, ఆర్‌ఐ రాజేష్, ఎస్‌ఐలు ఖయ్యూం, ప్రదీప్‌కుమార్, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి, నాయకులు ఎన్ను జంగారెడ్డి, ముడిమ్యాల శ్రీనివాస్, మాదవరెడ్డి, మల్కాపూర్ వెంకటేశ్ పాల్గోన్నారు.

# శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగం

**-కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం**



అంతారంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ప్రథమ బహుమతి గెలుచుకున్న కుత్బుల్లాపూర్ జట్టుకు మెమోంటోను అందజేస్తున్న సున్నపు వసంతం

**చేవెళ్ల, జూన్ 4, ప్రభాతవార్త** శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం అన్నారు. చేవెళ్ల మండల అంతారం గ్రామంలో ఆదివారం వెంకటేష్‌బాబు క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంను నిర్వహించారు. ప్రథమ బహుమతి గెలుచుకున్న కుత్బుల్లాపూర్ జట్టుకు మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సమానంగా తీసుకున్నప్పుడే క్రీడల్లో రాణిస్తారన్నారు. క్రీడలు మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామీణ ప్రాంతల్లో క్రీడాకారులను ప్రపోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అద్యక్షుడు వెంకట్‌స్వామి, చేవెళ్ల సర్పంచ్ బండారు ఆగిరెడ్డి, చేవెళ్ళ సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల సహకార సంఘంచైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివవాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, చేవెళ్ల మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, పాడు యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, ఓబిసి సెట్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల మండల యుత్ కాంగ్రేస్ అద్యక్షుడు మద్దేల శ్రీనివాస్, మైనార్టీ సేల్ అద్యక్షుడు వాజిద్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్యగౌడ్ యాలాల మహేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగియాదయ్య, శర్వలింగం, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, సుశాంత్, అంతారం గ్రామ కమిటి అద్యక్షుడు నరేందర్, సుధాకర్, కుమార్, సంజయ్‌గౌడ్, బుచ్చయ్య రామస్వామి, నాగేష్, ప్రవీణ్, పాషా తదితరులు పాల్గోన్నారు.

## కలెక్టరేట్‌లో నాడు..నేడు కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్.. డాక్యుమెంటరీల ఏర్పాటు



కలెక్టరేట్‌లో డాక్యుమెంటరీలను పరిశీలిస్తున్న కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అభివృద్ధిని ప్రతి బింబించేలా నాడు-నేడు ప్రభుత్వ కార్యక్రమాలపై కలెక్టరేట్ ప్రాంగణంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను, డాక్యుమెంటరీలను ఏర్పాటు చేయటం అభినందనీయమని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను, డాక్యుమెంటరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం సూచించిన మేరకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకంగ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, డాక్యుమెంటేషన్ ఏర్పాట్లు ఎంతో బాగున్నాయని ఆయన అన్నారు. పదేళ్ల క్రితం నాడు ఉన్న పరిస్థితితులను, ప్రస్తుతం రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తో పాటు డాక్యుమెంటరీలను ఆయన తిలకించారు. పదేళ్ల క్రితం ఉన్న పరిస్థితిని ప్రస్తుతం ఉన్న దాన్ని పరిశీలిస్తే జిల్లా ఎంతో అభివృద్ధిని సాధిస్తూ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహించే అదికారులతో పాటు ప్రజలు కూడ వీటిని చూసేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఫోటో ఎగ్జిబిషన్, డాక్యుమెంటరీలను ఏర్పాటు చేసిన అధికారులను కలెక్టర్ అమోయ్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ లింగ్యానాయక్, డిసిపి సందీప్, జిల్లా స్థాయి పలువురు అధికారులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష**

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగ ప్రతి రోజు నిర్వహించటానికి ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అధికారులకు సూచించారు. ఈ నెల 9న సంక్షేమం సంబురాలు, 13న తెలుగు మహిళా దినోత్సవం మహిళా సదస్సులు వైభవంగ నిర్వహించటానికి అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ లింగ్యానాయక్, ఆర్డీఓ రవి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



కొడంగల్‌లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డికి చెందిన ఎద్దుల ఊరేగింపు



ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎద్దులను ఊరేగిస్తున్న రైతులు

**కొడంగల్, జూన్ 4ప్రభాతవార్త** ఏరువాక సాగారో రన్నో చిన్నన్నా..నీ కష్టమంతా తీరెను రన్నో చిన్నన్నా అంటూ..ఏరువాక పౌర్ణమి వేడుకలను ఆదివారం కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రైతులు ఘనంగా జరుపుకున్నారు. వర్షాకాలం తొలకరిలో హలాలు పట్టి పొలాలు దున్నే రైతన్నలు ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం వేళల్లో రైతులు తమతమ బసవణ్ణల(ఎద్దుల)కు శుభ్రంగా స్నానాలు చేయించి రంగురంగుల దుస్తులు, బాసింగాలతో అలంరించి ఊరుగింపుగా తీసుకువచ్చారు. అనంతరం పసుపు, నూనే, బెల్లం, కలీ, వడ్లు, కొడిగుడ్లు, సారాయి తదితర వాటిని ఎద్దులకు తాగించారు. మధ్యాహ్నం వేళల్లో ఎద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచబక్షాలతో ప్రత్యేకంగా వండిన ఆహారాన్ని ఎద్దులకు తినిపించి రంగురంగుల దుస్తులు, బాసింగాలతో కాడెద్దులకు ప్రత్యేక అలంకరణలతో పట్టణ పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్ళి అనాదిగా వస్తున్న ఆచార ప్రకారం గ్రామ దేవతల ఆలయాల చుట్టూ ఎడ్లను తిప్పి అమ్మవారికి తమను చల్లగా చూడమని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తు పంటలు బాగా పండేలా ఆశీర్వదించాలని రైతులు తమతమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సాయంత్రం వేళల్లో ఆనవాయితీ ప్రకారం మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి దేశ్‌ముఖ్‌లకు చెందిన ఎద్దులకు ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించి గ్రామ పెద్దలు, రైతులు, ప్రజల సమక్షంలో పట్టణంలో ప్రధాన వీధిగుండా డప్పులు, బ్యాండు మేళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కుటుంబీకులు పట్టణ మాజీ ఉపసర్పంచ్ శివరాజ్‌పాటిల్ దేశ్‌ముఖ్, పట్టణ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

**కొడంగల్ మండల పరిధిలో..**

ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని పర్సాపూర్, హస్నాబాద్, రావులపల్లి, రుద్రారం, అంగడిరైచూర్, అప్పాయిపల్లి, ఉడిమేశ్వరం, చిట్లపల్లి, లక్ష్మీపల్లి, పెద్ద నందిగామ, చిన్ననందిగామ, హుస్సేన్‌పూర్, కస్తూర్‌పల్లి, ఇందనూర్ తదితర గ్రామాల్లో రైతులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం వేళల్లో ఎద్దులకు శుభ్రంగా స్నానాలు చేయించి పసుపు, బెల్లం, పానకం, సారాయి, కొడిగుడ్లు తదితర వాటిని తాగించారు. మధ్యాహ్నం వేళల్లో కాడెద్దులకు ప్రత్యేక పూజల అనంతరం పిండి వంటలతో నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం వేళల్లో కాడెద్దులకు రంగురంగుల బాసింగాలు, దుస్తులతో ప్రత్యేక అలంకరణలతో డప్పులు, వాయిద్యాలు, రైతుల నృత్యాల మధ్య గ్రామాల్లో ఊరేగిస్తు గ్రామదేవతలకు మొక్కులు తీర్చుకున్నారు.

# పైప్‌లైన్ పగిలి వృధాగా పోతున్న తాగునీరు

**అల్లాదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామ సమీపంలోని 161 జాతీయ రహదారిపక్కన మిషన్ భగీరథపైప్‌లైన్ పగిలి మిషన్ భగీరథ నీరు ఉధృతం గా పంట పొలాల్లోకి వెళ్తున్నాయి. నీటి ఉధృతికి 161 జాతీయ రహదారి ప్రక్కన సర్వీస్ రోడ్డు రాళ్లు, మట్టితో నిండిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రతి గ్రామానికి మంచి నీరు అందించాలన్న ఉద్దేశంతో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల ద్వారా మంచినీటిని గ్రామాలకు సరఫరా చేస్తుంది. కానీ కింది స్థాయిలో మాత్రం ఆచరించడంలో అధికా రుల నిర్లక్ష్యం వల్ల నిత్యం ఏదో ఒక చోట పైప్‌లైన్ లీకేజీతో గ్రామాలకు సరిగ్గా నీరు అందించలేక పోతు న్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అల్లాదుర్గం మండలం మీదుగా నిజామాబాద్ ప్రాంతానికి భగీరథ నీరు సరఫరా చేస్తున్న పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది. ఈ నీటి ఉధృతికి రోడ్డుపైకి రాళ్లు, మట్టి చేరడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఆ సమయంలో ప్రధాన రహ దారిపై వాహనదారులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భగీరథ నీరు ఉధృతంగా పోతుండటంతో ప్రక్కన పంట పొలాలు నీటితో నిండాయి. అటుగా వెళ్తున్న కొంత మంది పైప్‌లైన్ పగిలింది గమనించి సంబంధించి మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించారు.

ఈ పైప్‌లైన్ లేకేజీ గత మూడు నెలల నుండి జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ లీకేజీతో నీరు పంట పొలాల్లో చేరడంతో దున్నుకునేందుకు ఇబ్బందిగా మారిందని పలుసార్లు మిషన్ భగీరథ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందిం చడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తరచూ పైప్‌లైన్ లీకేజీలు జరుగు తున్నాయని స్థానిక ప్రజలు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి 161 జాతీయ రహదారి ప్రక్కన పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మత్తు చేయాలని చిల్వర్, అల్లాదుర్గం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా అధ్యక్షులు అమరేందర్

## నాగారం పద్మశాలి సంఘం అధ్యక్షులుగా కూరపాటి నాగేశ్వర్‌రావు

**కీసర, జూన్4, ప్రభాతవార్త:** పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ పద్మశాలి సంక్షేమ సంఘం సమావేశం స్నేహపురి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన నాగారం మున్సిపాలిటీ పద్మశాలి అధ్యక్షులుగా కూరపాటి నాగేశ్వర్‌రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా సంఘ సంక్షేమానికి కృషి చేస్తానని, సంఘ సభ్యుల సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ పద్మశాలి కుల భాందవులంతా ఐక్యతతో ముందుకు సాగాలని, సంఘ సంక్షేమ ముందుకు సాగాలని సంఘ సంక్షేమ భవన నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా సహయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. రాజకీయంగా ఆర్థికంగా ఎదిగేందుకు పద్మశాలీలంతా ముందుకు వెళ్లామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. సంఘ ప్రతినిధులంత ఐక్యంగా ఉండి తమ సమస్యలను సాధించుకుందామని తీర్మాణం చేశారు. నాగారం మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా దుడుక రమేష్, వెంగళ మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా చిలివేరు నర్సింగ్, వాస వెంకటేశం, కోశాధికారిగా ఇరుకుల శ్రీనివాస్, దుర్గ పవన్, ముఖ్య సలహదారులుగా మంత్రి వెంకటేశం, కందగట్ల లక్ష్మీనారాయణ, బొద్దు రవి, సహయ కార్యదర్శిగా పెంట చంద్రమౌళి, మాన్న ఆనందం, చిలివేరు అశోక్, మహిళ సభ్యులుగా చంద్రకళతో పాటు కమిటీ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలిని వీరశైవులు

**న్యాల్‌కల్, జూన్ 4, ప్రభాతవార్త:** పలు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైద్రాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆదివారం నిర్వ హిస్తున్న వీరశైవ లింగాయత్ మహార్యాలీకి మండలంలోని ఆయా గ్రామాల నుంచి వీరశైవులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో లింగాయత్‌లు మహాత్మా బసవేశ్వరుడిని స్మరిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మహార్యాలీకి తరలివెళ్లారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని బసవేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన వీరవైవులు హైదరాద్ తరలివెళ్లారు.

**నాగల్‌గిద్ద మండలం నుంచి...**

**నాగల్‌గిద్ద, జూన్ 4, ప్రభాతవార్త:** మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాల నుంచి హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించే వీరశైవ లింగాయత్ మహార్యాలీ కార్యక్రమానికి వీరశైవులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆయా గ్రామాల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఆత్మ కమిటి డైరెక్టర్ నాగిశెట్టి పాటిల్ ఆధ్వర్యంలో వీరశైవులు మహాత్మా బసవేశ్వరుడిని స్మరిస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, సర్పంచ్‌లు గుండేరావు, అనిల్ పాటిల్, ఉప సర్పంచ్ అనీల్, నాయకులు దిగంబర్, రాంశెట్టి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి

**మనూర్, జూన్ 4, ప్రభాతవార్త:** మండలంలో ఆదివారం రైతులు ఏరు వాక పౌర్ణమి పర్వదినాన్ని భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. రైతులు పశువులను అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ రైతులు నినాదాలు చేస్తూ ప్రదక్షిణలు చేయించారు.

## క్యాట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం

**జహీరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నిర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)లో ఉత్తమర్యాంక్ సాధించి ఐఐఎం (కోల్‌కత్తా) లో ప్రవేశం పొందిన విద్యార్థి మున్నూర్ గౌతమ్‌ను నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు నామ రవికిరణ్ ఆదివారం ఘనంగా సన్మా నించి నోటిని తీపి చేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోఇన టీచర్స్ కాలనీకి చెందన ప్రభుత్వ ఉపాధ్యాయులు మున్నూర్ ప్రకాశ్, శిరీష దంపతుల కుమారుడు గౌతమ్ క్యాట్‌లో మంచి ర్యాంకును సాధించడంతో పాటు మైఖిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రవేశం పొందారు. నాయకులు గోవర్ధన్‌రెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాద్లూర్ గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్ సీరియస్**

## సర్పంచ్, కార్యదర్శిలకు, షోకాజ్ నోటీసులు జారీ

**టేక్మాల్, జూన్ 4 ప్రభాతవార్త:** మండలపరిధిలోని కాద్లూర్ గ్రామం లో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్పంచ్ యాదయ్యకు, గ్రామకార్యదర్శి కీర్తికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గ్రామంలో నీటి సరాఫరా, పారిశుధ్య పనులు అస్తవ్యస్తం గా ఉండడంతో వీధులన్ని దుర్గంధం వెదజల్లుతుందన్నారు. గ్రామస్తులు ఒక్కసారిగా రైతు దినోత్సవ సభలో గ్రామంలో ఉన్నమా లేక అడవిలో ఉన్నమా కనీససౌకర్యాలకు నోచుకోకుండా ఉన్నమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ స్పందిస్తూ జిల్లా అధికారులకు గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అంతేకాకుండా తాగునీటి పరిష్కారానికి గ్రామానికి మరో వాటర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజురుచేస్తున్నట్లు చెప్పారు. కాగా గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని పాలకులు, అధికారులు అందు బాటు ఉండకపోవడంతో సమస్యలు ఏలా పరిష్కారమౌతాయని గ్రామ స్తులు ప్రశ్నించారు. మురికి కాల్వలు పూర్తి శిథిలమై పోయాయని, వాటి స్థానంలో కొత్త నిర్మాణాలు చేయాలని ఎన్నిమార్లు తీర్మానాలు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. గ్రామ పాలకుల మధ్య సయోద్య కుదరకో ఏమో మరీ గ్రామ సమస్యలను బహిర్గతం చేసి జిల్లా కలెక్టర్‌చే షోకాజ్ నోటీసులు అందుకున్నారు అసలు ఏం జరిగిందో తెలియదుగాని అధి కార పార్టీ సర్పంచ్ గ్రామ కార్యదర్శి సమస్యలను పట్టించుకోకపోవడం తో సమస్యలు విలయతాండవం చేస్తుందని భావించిన అధికారులు ఇద్ద రికి షోకాజననోటిసులు జారీచేశారు. ఇకనైనా సమస్యలు త్వరగా పరిష్కారం కావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న కలెక్టర్ రాజార్షి షా

**పాపన్నపేట, జూన్ 4, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. కలెక్టర్ ప్రత్యేక పూజల అనంతరం రేపు మంత్రి హరీష్‌రావు ప్రారంభించనున్న యాగశాలను పరిశీలించి ఏర్పాట్ల విషయమై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేపటి ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. వీరి వెంట మెదక్ ఆర్డీఓ సాయిరాం, మెదక్ డిఎస్‌పి సైదులు ఉన్నారు.